క్లుప్తంగా

ఇన్‌చార్జ్ ఎంఈఓగా రహీంబీ



ఏన్కూరు: ఏన్కూరు ఇన్‌చార్జ్ ఎంఈఓగా రహీంబీ నియమితుల య్యారు. ఈ మేరకు కార్యాలయంలో శుక్ర వారం ఆమె బాధ్యత లు స్వీకరించారు. మండలంలోని తిమ్మారావు పేట జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎంగా విధులు నిర్వ ర్తిస్తున్న ఆమెను డీఈఓ ఇన్‌చార్జ్ ఎంఈఓగా నియమించారు.

వేణుగోపాలస్వామి ఆలయ చైర్మన్‌గా రంగా



కల్లూరు: కల్లూరులోని శ్రీ సంతాన వేణుగోపా లస్వామి దేవాలయం చైర్మన్‌గా దారా రంగా ఎంపికయ్యారు. ఈ మేరకు దేవాదాయ శాఖ నుంచి శుక్రవారం ఉత్తర్వులు వెలువ డ్డాయి. అలాగే, ట్రస్టు బోర్డు సభ్యులుగా బొప్పన శ్రీనాథ్, ఆజ్మీరా రామకృష్ణ, కుంచాల వీరయ్య, వలసాల నరేంద్రబాబు, బొడ్డు పిచ్చయ్య, తోట మణిని నియమించారు. ఈ మేరకు చైర్మన్, సభ్యులు తమ నియామకంపై ఎమ్మెల్యే రాగమయికి కృతజ్ఞతలు తెలిపారు.

బ్యాక్‌లాగ్ సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

వైరారూరల్: మండలంలోని రెబ్బవరం సెయింట్ మెరిస్ పాఠశాలలో నిర్వహిస్తున్న ముసలిముడుగులో మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల బాలికల పాఠశాలలో 2025–26 విద్యా సంవత్సరానికి గానూ 6, 7, 8, 9 తరగ తులలో ఖాళీగా ఉన్న సీట్లకు ఈ నెల 31 లోపు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ శుక్ర వారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు కుల, ఆదాయ ఇతర ధ్రువీకరణ పత్రాలతో నెట్ సెంటర్లలో దర ఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 20న పరీక్ష నిర్వహిస్తున్నట్టు వివరించారు.

సాఫ్ట్ స్కిల్స్‌పై శిక్షణ

కొణిజర్ల: మండలంలోని తనికెళ్లలో తెలంగాణ గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో శుక్ర వారం సాఫ్ట్ స్కిల్స్‌పై శిక్షణ ఇచ్చారు. ప్రీ ప్లేస్‌మెంట్ ట్రెనింగ్ ప్రోగ్రాంలో భాగంగా రెజ్యూమ్ రాయడం, జామ్ మీటింగ్ వంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఐక్యూఏసీ, సీజీసీ డిపార్ట్‌మెంట్ కో ఆర్డినేటర్ కేపీ.ఐశ్వర్య, శిరీష ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.రజిత, వైస్ ప్రిన్సిపాల్ ఎం.నవ్య, రజని తదితరులు పాల్గొన్నారు.

కల్వర్టు పరిశీలన


తల్లాడ: మండలంలోని మల్లవరం గ్రామంలో శుక్రవారం సింగరాయపాలెం రోడ్డు, లొల్లా రిగూడెం రోడ్డు, కల్వర్టును కాంగ్రెస్ నాయకు లు మట్టా దయానంద్ పరిశీలించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉన్నతాధి కారులతో మాట్లాడి కల్వర్టు, రోడ్డు నిర్మా ణానికి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. దగ్గుల రఘుపతిరెడ్డి, కటికి కిరణ్, కాఫా సుధాకర్, ఎర్రి కృష్ణారావు, భూక్యా అం జయ్య, వెంకన్న, దుగ్గిదేవర రవీంద్ర, మేడి బలరాం, శ్రీనువాసరావు ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



చెక్కు అందజేస్తున్న నాయకులు

చింతకాని: మండలంలోని లచ్చగూడెం, గాంధీ నగర్‌కాలనీ గ్రామాలకు చెందిన అప్పన వెం కయ్య, గాంధీనగర్‌కాలనీ గ్రామానికి చెందిన నకులూరి సోందుకు వైద్య ఖర్చుల నిమిత్తం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సిఫారసుతో సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా రూ.94.500 విలువైన చెక్కులను శుక్రవారం వారికి ఆత్మ కమిటీ డైరెక్టర్ కొప్పుల గోవిందరావు అందజేశారు. నాయకులు గొడుగు రమేష్, నాగేశ్వరరావు, మేకపోతుల శివ, ఓర్సు వీరభద్రం, వంగూరి రమేష్, శంక ర్, రాములు, రాంబాబు, ప్రసాద్, తమ్మిశెట్టి నర్సింహారావు, కొల్లూరు వేణు పాల్గొన్నారు.



బనిగండ్లపాడులో..

ఎర్రుపాలెం: మండలంలోని పలు గ్రామాల లబ్ధిదారులకు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి రూ.4.01 లక్షల సీఎం ఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. నాయకులు పిచ్చిరెడ్డి, శీలం శ్రీనివాసరెడ్డి, శీలం వెంక ట్రామిరెడ్డి, అనుమోలు కృష్ణారావు, గుడేటి బాబురావు, శ్రీనివాసరావు, పుల్లారెడ్డి, సత్య నారాయణరెడ్డి, వేమిరెడ్డి వెంకటరెడ్డి, నరేం దర్‌రెడ్డి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

తీయని వేడుకకు..

ఇళ్లలోనే సేమియాల తయారీ
- రంజాన్‌కు మరింత ప్రత్యేకం
- రెడిమేడ్ ఉన్నా.. తయారీపైనే మక్కువ..

సత్తుపల్లి: రంజాన్ పండుగ వచ్చిందంటే ముందు గా గుర్తుకు వచ్చేది సేమియాలే.. కులమతాలకు అతీతంగా అందరిని ఆహ్వానించి పండుగ రోజు సేమియాలతో నోరు తీపిచేయడం ఆనవాయితీగా వస్తోంది. సేమియాలు మార్కెట్‌లో రెడీమెడ్‌గా అం దుబాటులో ఉన్నప్పటికీ కొంతమంది ఇంకా ఇళ్ల వద్దనే సేమియాలు తయారు చేసుకుంటూ పాత సాంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు.

పండుగ ముందుగా వచ్చినట్టే..

సేమియాల తయారీతో ముస్లింలందరూ ఒక చోట చేరి తయారీలో నిమగ్నం కావటంతో పండుగ ముందుగా వచ్చినట్లుగా సందడి నెలకొంటుంది. కొన్నేళ్ల క్రితం వరకు సేమియాలను ఇళ్ల వద్దనే తయారు చేస్తుండేవారు. కాలక్రమేణా మార్కెట్‌లో రకరకాల బ్రాండ్‌లతో సేమియాలు వస్తుండటంతో తయారు చేసిన సేమియాలపై ఆసక్తి తగ్గిపోతుంది.

గోధుమ పిండి కలిపి..

గోధుమ పిండిని గోరువెచ్చటి నీటితో కొద్దిగా మంచినూనె, సరిపడా ఉప్పు కలిపి ఉండలు ఉండ లుగా తయారు చేస్తారు. తర్వాత సేమియాల యం త్రంలో ఉండలను పెట్టి చేతితో తిప్పుతుంటే సేమియాలు వస్తుంటాయి. వీటిని ఆరుబయట వారం రోజుల వరకు ఎండబెడతారు. పండుగరోజు సేమియాలను బంధుమిత్రులకు అందిస్తారు. మార్కెట్‌లో లభించే సేమియాలంటే సొంతంగా తయారు చేసిన సేమియాలే రుచిగా ఉంటాయి. దీంతో చాలామంది సేమియాలను తయారు చేసేందుకే ఆసక్తి కనబర్చటం విశేషం.

ఎన్నో ఏళ్ల నుంచి..



ఎన్నో ఏళ్ల నుంచి సేమియా లను తయారు చేస్తున్నాం. రంజాన్‌మాసంలో సేమియా లు తయారు చేయటం అంటే చాలా ఇష్టంగా ఉంటుంది. మా ర్కెట్‌లో సేమియాలు ఉన్నా.. ఇంటి వద్ద చేసిన సేమియాల రుచి బాగుంటుంది.

– ఎస్‌కె.ఇంతియాజ్, బుగ్గపాడు, సత్తుపల్లి మండలం



సేమియా తయారీ



ఆరబెట్టిన సేమియా..

అడవుల సంరక్షణ అందరి బాధ్యత

సత్తుపల్లిటౌన్: మానవాళి మనుగడకు అడవుల సం రక్షణ అందరి బాధ్యతని సత్తుపల్లి రేంజర్ పి.స్నేహ లత అన్నారు. ప్రపంచ అటవీ దినోత్సవం సంద ర్భంగా శుక్రవారం సత్తుపల్లిలో అటవీశాఖ ఉద్యోగు లు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అర్బన్‌పార్కు లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌ఓ ముత్యాలరావు, ఎఫ్ఎస్ఓలు నర్సింహా, కొండా రెడ్డి, అరుణ్, నాగరాజు, రమేష్, బీట్ ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న అటవీ ఉద్యోగులు

సబ్‌మార్కెట్ యార్డు పరిశీలన



పరిశీలిస్తున్న కమిటీ చైర్మన్, తదితరులు

బోనకల్: మండల కేంద్రంలోని వ్యవసాయ సబ్‌మా ర్కెట్ యార్డును శుక్రవారం మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు పరిశీలించారు. మార్కెట్ యార్డు ప్రధాన రహదారి పక్కన ఉండ డంతో షాపింగ్ కాంప్లెక్స్‌లను నిర్మించి అద్దెలకు ఇవ్వడంతో ఆదాయాన్ని సమకూర్చుకోవచ్చన్నారు. సుమారు పది షాపుల వరకు నిర్మించవచ్చని, మార్కెట్ యార్డు 3 ఎకరాల విస్తీర్ణంలో ఉండడంతో ప్రహరీ నిర్మాణం, ప్లాట్‌పాం ఏర్పాటుకు ఎస్టిమేట్ వేయాల్సిందిగా మార్కెట్ కార్యదర్శి చంద్రశేఖర్‌ను ఆదేశించారు. అదేవిధంగా చిరునోముల గ్రామంలో గోదాంను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, ఆత్మాకమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, నాయకులు పైడిపల్లి కిశోర్ కుమార్, మండల అధ్య క్షుడు గాలి దుర్గారావు, రమేష్, చేబ్రోలు వెంకటే శ్వర్లు, రామకృష్ణ, భద్రూనాయక్, జనప్రియ కుమా ర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు వితరణలు



కల్లూరు: ఆర్‌ఓ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న శ్రీవ్యాల్



తల్లాడ: మాట్లాడుతున్న ఎంఈఓ దామోదరప్రసాద్

పాఠశాలలో ఆర్‌ఓ ప్లాంట్ ప్రారంభం

కల్లూరు: విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అం దించాలనే లక్ష్యంతో స్ఫూర్తి ఫౌండేషన్ సహకారం తో అమెరికాలోని ఏకాం ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసిన ఆర్‌ఓ ప్లాంట్‌ను ఫౌండేషన్ అధినేత శ్రీవ్యాల్, హెచ్ఎం వాసిరెడ్డి నాగపద్మలు ప్రారం భించారు. మండలకేంద్రంలోని బాలికోన్నత పాఠ శాల, ప్రాథమిక పాఠశాలల్లో రూ. 1.20 లక్షలతో ఆర్‌వో ప్లాంట్ స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి వరకా రామారావు ఏర్పాటు చేయగా శుక్రవారం ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమాదేవి, అనిత కుమారి, ఎం.వెంకటేశ్వరరావు, ఫణి శంకర్‌రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధులు బీవీ, గం పల శ్రీనివాసరావు, ఉబ్బన బాబూరావు, ఉబ్బన శివ తదితరులు పాల్గొన్నారు.

మిట్టపల్లి పాఠశాలకు రూ.60 వేల బల్లలు..

తల్లాడ: మండలంలోని మిట్టపల్లి హరిజన వాడ ప్రాథమిక పాఠశాలకు శుక్రవారం నిస్వార్థ ఇం డియా పౌండేషన్ ఆధ్వర్యంలో రూ.60 వేలు విలువ చేసే డబుల్ డెస్క్ బల్లలను వితరణగా అందజే శారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎంఈఓ ఎస్.దామోదరప్రసాద్ మాట్లాడుతూ... ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలకు చేయూతనం దించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్ర మంలో ఫౌండేషన్ సభ్యులు శ్రీనివాసరావు, షేక్ రంజాన్, వసంతవాణి, వెంకటప్పయ్య, నరసిం హారావు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు



ప్రార్థన చేస్తున్న సండ్ర, తదితరులు

సత్తుపల్లి: స్థానిక జామె మసీద్‌లో శుక్రవారం ముస్లింలకు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఇఫ్తార్‌విందు అందించారు. ఈ సందర్భంగా దువాలో పాల్గొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మసీద్ సదర్ నాయబ్ రసూల్, నాయకులు ఎస్‌కె.ర ఫీ, ఎస్‌కె.ఖాంద్‌పాషా, కొత్తూరు ఉమామహేశ్వర రావు, మల్లూరు అంకమరాజు, అద్దంకి అనిల్, వల్లభనేని పవన్, గాదె సురేష్, పర్వతనేని వేణు, న్యాయవాది అబ్దుల్ భాషా, సలీం, శ్రీను ఉన్నారు.

'స్థానికత' సమస్య పరిష్కరించాలి

ఎర్రుపాలెం: మండలంలోని ఏపీ సరిహద్దు గ్రామాల విద్యార్థులు ఎదుర్కొంటున్న స్థానికత సమస్యను పరిష్కరించాలని మాదిగ స్టూడెంట్ ఫెడ రేషన్ జిల్లా అధ్యక్షుడు ఊటుకూరి రత్నాకర్ శుక్ర వారం ఖమ్మం కలెక్టరేట్‌లో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. మండలం లోని అన్ని గ్రామాలు ఏపీ సరిహద్దు గ్రామాలతో కలిసి ఉందని, రాష్ట్రం విడిపోక ముందు ఏపీ గ్రామాల్లో చదువుకోవడంతో స్థానికత పరంగా విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ సమ స్యతో చాలా మంది ఉద్యోగ అవకాశాలు కోల్పోతు న్నారని వాపోయారు. ఈవిషయమై కలెక్టర్ సాను కూలంగా స్పందించారని రత్నాకర్ తెలిపారు.

ముందస్తు అరెస్ట్

ముదిగొండ: సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లో జరగనున్న మహాధర్నాకు తరలివెళ్తున్న బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులను పోలీసులు శుక్రవారం ముందస్తు అరెస్టు చేశారు. యూనియన్ మండలాధ్యక్షుడు నారోజు ఈశ్వరాచారి, ప్రధాన కార్యదర్శి వెంకటే శ్వర్లు, సోమయ్య, హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ఉపేందర్ అరెస్టయిన వారిలో ఉన్నారు.

చింతకాని: సీఐటీయూ మండల కార్యదర్శి గడ్డం రమణను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌లో ధర్నా కార్యక్రమానికి వెళ్తుండగా రమణను అరెస్ట్ చేసి పూచీకత్తుపై విడుదల చేశారు.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి



మాట్లాడుతున్న ప్రభాకర్

మధిర: యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉం డాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మద్దాల ప్రభాకర్ కోరారు. శుక్రవారం శ్రీనిధి డిగ్రీ కళాశాల లో మతోన్మాదం, డ్రగ్స్, యువతపై ప్రభావం అనే అంశంపై ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పోనుకుల సుధాకర్ అధ్యక్షతన సెమినార్ నిర్వహించారు. యువత మతోన్మాదానికి గురికావద్దని, భగత్ సింగ్ బాటలో యువత నడవాలన్నారు. ఐద్వా జిల్లా కార్యదర్శి బండి పద్మ, పాపినేని రామ నరసయ్య, పడికంటి మురళి విజయ్, గోపి పాల్గొన్నారు.

పోస్టర్లు ఆవిష్కరణ

కల్లూరు: భవన నిర్మాణ కార్మికుల సంఘం(టీయూ సీఐ) మూడో రాష్ట్ర మహాసభల పోస్టర్లను కల్లూరు లో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం నాయకుడు చాగలమర్రి సురేష్ మాట్లా డుతూ ఈనెల 25న మహబూబ్‌నగర్‌లో జరగ నున్న మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. రావూరి సీతారాములు, గద్దల వెంకటే శ్వర్లు, కిన్నెర మలయ్య, నల్లగట్ల శివ, ఖమ్మంపాటి వెంకటేశ్వర్లు, కెన్నెర కన్నయ్య పాల్గొన్నారు.

ముత్యాలమ్మకు బోనాలు

చింతకాని: మండల పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామంలో ముత్యాలమ్మ తల్లికి మహిళలు శుక్ర వారం బోనాలు సమర్పించారు. గ్రామంలో ఇటీ వల బొడ్రాయి, ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ జరగటంతో గ్రామంలోని మహిళలు బోనాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని తల్లికి బోనాలు సమర్పించి పూజలు నిర్వహించారు.

మార్వాడీ సమాజ్ ఆధ్వర్యంలో..

కారేపల్లి: కారేపల్లి మార్వాడీ సమాజ్ ఆధ్వర్యంలో స్థానిక ముత్యాలమ్మ తల్లికి మహిళలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భం గా జొన్నగట్కను నైవేద్యంగా సమర్పించారు. మార్వాడీ సమాజ్ నాయకులు సురేందర్ మనియా ర్, వందన మనియార్, సోమ్‌లాల్, శ్రీను బూబ్ తదితరులు పాల్గొన్నారు.



చింతకానిలో..



కారేపల్లి: మార్వాడీల పూజలు

పదో తరగతి పరీక్షలు ప్రారంభం

పదో తరగతి వార్షిక పరీక్షలు శుక్రవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. విద్యార్థులు నిర్ణీత సమయంలో పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. గేట్ల వద్దే విద్యార్థు లను సిబ్బంది తనిఖీ చేసి లోపలికి అనుమ తించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటుచేశారు.

– సాక్షి నెట్‌వర్క్



సత్తుపల్లిటౌన్: విద్యార్థులను తనిఖీ చేస్తున్న సిబ్బంది



వైరా: నంబర్లు చూసుకుంటున్న విద్యార్థులు



మధిరలో..



ఏన్కూరులో..



కారేపల్లి: పరీక్షాకేంద్రం వద్ద విద్యార్థులు



ఎర్రుపాలెంలో..



కల్లూరులో..



ముదిగొండలో..



చింతకానిలో..



తల్లాడలో..



కొణిజర్ల: విద్యార్థులను తనిఖీ చేస్తున్న ఉపాధ్యాయులు



పెనుబల్లి: పరీక్షకు వచ్చిన విద్యార్థులకు సప్తపది లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో కూలింగ్‌వాటర్ పంపిణీ..

మసీద్ కమిటీ ఎన్నిక



ఎన్నికైన మసీద్ కమిటీ సభ్యులు

వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని బీసీకాలనీ మసీద్ ఇత్‌కా మసీద్ కమిటీని శుక్ర వారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షు నిగా షేక్. రఫీ, ఉపాధ్యక్షుడిగా ఎండి.నజీర్, కార్యదర్శిగా ఎండి.సాదిక్‌మియా, గౌరవ సల హాదారుడిగా షేక్ అన్వర్‌లతో పాటు ఇతర కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

'యువ పార్లమెంట్'లో రాష్ట్ర స్థాయికి ఎంపిక



దాసరి సిరి

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ద్వితీయ సంవ త్సరం విద్యార్థిని దాసరి సిరి 'వికసిత్ భారత్'లో భాగం గా నిర్వహించిన యువ పార్లమెంట్ పోటీల్లో ప్రతిభ కనబరిచింది. కళా శాల, ఆ తర్వాత జిల్లా స్థాయిలో జరిగిన పోటీ ల్లో సత్తా చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైం దని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.గోపి తెలిపారు. సిరిని శుక్రవారం ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ పీఓలు డాక్టర్ ఎం.మాధవి, డాక్టర్ ఎం.బాల కృష్ణ, అధ్యాపకులు అభినందించారు.

శ్రీనిధి సీఆర్పీని తొలగించాలని ధర్నా

కల్లూరురూరల్: కల్లూరులోని శ్రీనిధి కార్యాలయం లో పనిచేస్తున్న సీఆర్పీ మాతేపోగు దయావతిని వెంటనే తొలగించాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఐకేపీ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూ సీ జిల్లా కన్వీనర్ వేము నాగమణి మాట్లాడుతూ... మండలంలో ఏ స్వయం సహాయక సంఘంలో లేని దయావతిని నియామకం చెల్లదన్నారు. ఈ మేరకు సమాఖ్య కార్యాలయంలో అధ్యక్ష, కార్యదర్శులు జి.నిర్మల, శైలజ, సహనాజలకు వినతిపత్రం అం దించారు. ఈ కార్యక్రమంలో వీఓఎల మండల శాఖ అధ్యక్షుడు జొన్నలగడ్డ కుమారి, ఉపాధ్యక్షులు జి.కృష్ణకుమారి, సహాయ కార్యదర్శి వెంక టాద్రమ్మ, కోశాధికారి ఎం.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

చలివేంద్రం ప్రారంభం

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని 6వ అదనపు జిల్లా జడ్జి మారగాని శ్రీనివాస్ శుక్రవారం ప్రారంభిం చారు. జూనియర్ సివిల్‌జడ్జి ఎస్‌కె.ఆయేషాసరిన, కోర్టు చీఫ్ సూపరింటెండెంట్ బోయినపల్లి రవికు మార్, ఏపీపీ అబ్దుల్‌భాషా, ఏజీపీ గొర్ల రామచం ద్రారెడ్డి, న్యాయవాదులు, సిబ్బంది ఉన్నారు.

సత్తుపల్లి బస్టాండ్‌లో..

సింగరేణి ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, సింగరేణి పీఓ ప్రహ్లాద్ ప్రారంభించారు. ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సుజలరాణి, వెల్ఫేర్ అధికారి దేవదాస్, అసి స్టెంట్ మేనేజర్ విజయశ్రీ, ఎస్ఎం ఆనందం, గాదె చెన్నారావు, ఎండి కమల్‌పాషా ఉన్నారు.

మధిర: ఆత్కూర్ పంచాయతీలో ఆత్కూర్ సర్కిల్ వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఈఓఆర్డీ టీవీఎల్ఎన్ శాస్త్రి ప్రారంభించారు. గ్రామ కార్యదర్శి, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.



సత్తుపల్లిరూరల్: చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న అదనపు జిల్లా జడ్జి శ్రీనివాస్



మధిర: ప్రారంభిస్తున్న టీవీఎల్ఎన్ శాస్త్రి